JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 291 10 బుధవారం జూన్ 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# అజ్ఞాతంలో లేను అందరి మధ్యే ఉన్నా



కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

జనసైన్యం సిటి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గత నాలుగు రోజులుగా బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా ఉంటున్నారని, ఆయన అజ్ఞాతంలోకి వెళ్లారని సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారు. పలు సోషల్ మీడియా అకౌంట్లలో సంజయ్ పర్సనల్ కాంటాక్ట్ నంబర్ కూడా స్విచ్చాఫ్ చేసుకుని ఎవరికి కలవడం లేదన్న కామెంట్లు కూడా చేశారు. కుమారుడి పోక్సో కేసు తరువాత ఆయన సైలెంట్ మోడ్ లోకి వెళ్లారని, ఇప్పుడు ప్రధాన అనుచరుడు అరెస్ట్ తో ఆయన అంతర్ధానంలో పడిపోయారంటూ సోషల్ మీడియాలో బండి సంజయ్ పై ట్రోల్ చేస్తున్నారు. మంగళవారం ఉదయం నుండి ట్రోలింగ్ కు సంబంధించిన పోస్టులు వైరల్ అయ్యాయి. బండి సంజయ్ కుమార్ గత నాలుగైదు రోజులుగా తెరమీద కనిపించకపోవడంతో ఆయన గురించి వాకబు చేయడం మొదలైంది. బండి సంజయ్ సన్నిహితులు, ఆయన కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులకు ఫోన్లు రావడంతో ఆయన అజ్ఞాతంలోకి వెళ్లలేదన్న సమాధానాలు చెప్పాల్సిన పరిస్థితి ఎదురయింది.

**మొక్క నాటి...**

మంగళవారం ఉదయం నుండి ఆయనపై ట్రోల్ చేస్తున్న వారికి సోషల్ మీడియా వేదికగా ఎదురు దాడి చేయకుండా నేరుగా ప్రజల్లోకి వచ్చేశారు కేంద్ర మంత్రి. తాను ఎక్కడకు వెళ్లలేదని అజ్ఞాతంలోకి అసలే వెళ్లలేదని చెప్పకనే చెప్పినట్టు బండి సంజయ్ తన తల్లి పేరిట మొక్కను నాటారు. "ఏక్ పేడ్ మా కే నామ్" అని ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపునందుకుని ఈ మేరకు కరీంనగర్ లో మొక్కను నాటారు బండి సంజయ్. ఈ సందర్భంగా గత నెలలో తల్లి అనారోగ్యానికి గురికావడ... ఆమెకు చికిత్స చేయించిన క్షణాలను తలుచుకున్న కేంద్ర మంత్రి భావోద్వేగానికి లోనయ్యారు.

**అనారోగ్యమే...**

అయితే ఢిల్లీలో జరిగిన పలు అధికారిక కార్యక్రమాల్లో హాజరైన అనంతరం కరీంనగర్ చేరుకున్న బండి సంజయ్ కుమార్ అస్వస్థకు గురయ్యారని తెలుస్తోంది. జ్వరంతో పాటు ఇతరాత్ర అనారోగ్యానికి గురి కావడంతో ఇంట్లోనే ఉంటూ చికిత్స చేయించుకుంటున్నారని సమాచారం. అనారోగ్యానికి గురైన విషయం బయటకు పొక్కకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్త పడినట్లుగా తెలుస్తోంది. ఆయనకు రెస్ట్ అవసరమని డాక్టర్లు సూచించడం... ఇంట్లోనే చికిత్స అందిస్తుండడంతో ఈ విషయం పార్టీ శ్రేణులకు తెలిస్తే పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందని గమనించే ఈ విషయాన్ని రహస్యంగా ఉంచాల్సి వచ్చిందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. అనారోగ్యంతో రెస్ట్ తీసుకుంటున్న బండి సంజయ్ అజ్ఞాతంలోకి వెళ్లారంటూ పుకార్లు పుట్టించడం ఎంతమాత్రం శ్రేయస్కరం కాదని వ్యాఖ్యానించారు. బండి సంజయ్ తరచూ మీడియాలో కనిపిస్తే ఓ రకమైన వ్యాఖ్యలు... మీడియాకు దూరంగా ఉంటే మరో రకమైన కామెంట్స్ చేయడం వెనక ఆంతర్యం ఏంటో అంతుచిక్కడం లేదన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి హెల్ప్ డెస్క్ ఏర్పాటు





జనసైన్యం సిటి

డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు ఎదుట మంగళవారం హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు హెల్ప్ డెస్క్ లో సంప్రదించాలని ప్రజలకు సూచించారు. కలెక్టరేట్ ఏవో సుధాకర్ గృహ నిర్మాణశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## చొప్పదండిలో ప్రతి గ్రామానికి బస్సు నడవాలి

4 వ పేజీలో



ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం


## బీజేపీ ఎంపీ రఘునందన్ రావు చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి



2 వ పేజీలలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేష్ పటేల్

## మయూర హోటల్ ను సీజ్ చేయాలి

10 వ పేజీలో





ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి యుగంధర్

## ప్రైవేట్ స్కూళ్లలో, ఆసుపత్రులలో ఫీజుల దోపిడిని అరికట్టాలి

7వ పేజీలో

సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం



శిరీషకు జన్మదిన శుభాకాంక్షలు






అయాన్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు

# ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వానికి పాలించే హక్కు లేదు

జనసైన్యం సిటి



తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుండగా, ప్రభుత్వ శాఖల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఏఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భావండ్లపల్లి యుగేందర్ మాట్లాడుతూ ఒకవైపు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు సిబ్బంది కొరతతో ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు నిరుద్యోగ యువత వయోపరిమితి దాటిపోతూ భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్న పరిస్థితి నెలకొందన్నారు . అయినప్పటికీ ప్రభుత్వం ఖాళీలపై పూర్తి వివరాలు వెల్లడించకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు.

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి బదులుగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలను ప్రోత్సహించడం ద్వారా యువతకు ఉద్యోగ భద్రతను దూరం చేస్తున్నారన్నారు. ఇది నిరుద్యోగ యువత పట్ల అన్యాయం మాత్రమే కాకుండా ప్రజా సేవల నాణ్యతను కూడా దెబ్బతీస్తోందన్నారు. ప్రభుత్వ విద్యారంగం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండటం, మౌలిక వసతుల కొరత, నిధుల లోపం కారణంగా ప్రభుత్వ విద్య బలహీనపడుతోందన్నారు . ఇదే సమయంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులతో విద్యార్థులు, తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయని, ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయడంలో విఫలమవుతోందన్నారు. రాష్ట్రంలోని అన్ని శాఖల ఖాళీలపై శ్వేతపత్రం విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాలను రద్దు చేసి శాశ్వత నియామకాలు చేపట్టాలని, టీజీపీఎస్సీ ద్వారా వార్షిక నియామక క్యాలెండర్ ప్రకటించాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, వైద్య సిబ్బంది ఖాళీలను భర్తీ చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలను అరికట్టాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని యుగేందర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు చెంచల మురళి, పినమల్ల భాస్కర్, మాడిశెట్టి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎంపీ రఘునందన్ రావు చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలి

జనసైన్యం సిటి



బీజేపీ ఎంపీ రఘునందన్ రావు యువతను అవమానించే విధంగా చాట్, పానీపూరి, స్విగ్గీ, జొమాటో, మిర్చి బజ్జీలు అమ్ముకోవాలి అంటూ చేసిన వ్యాఖ్యలను డీవైఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి నరేష్ పటేల్ ఖండించారు.

డీవైఎఫ్ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు సురేష్ అధ్యక్షతన జరిగింది.అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్ మాట్లాడుతూ ...దేశంలో లక్షలాది మంది యువకులు ఉన్నత విద్యను పూర్తి చేసి ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న సమయంలో, వారికి ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత కలిగిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు యువతను కించపరిచే విధంగా మాట్లాడటం అత్యంత బాధ్యతారాహిత్యమని ఆయన మండిపడ్డారు .2014 ఎన్నికల సమయంలో ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు గడుస్తున్నా ఆ హామీని అమలు చేయకుండా యువతను మోసం చేసిందన్నారు. ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైన ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తోందని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వ శాఖలు, రైల్వేలు, బ్యాంకులు, రక్షణ శాఖ, పోస్టల్ శాఖ, కేంద్ర విద్యాసంస్థలు తదితర విభాగాల్లో లక్షలాది పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఉద్యోగాలు ఇవ్వలేకపోయిన పాలకులు యువతకు క్షమాపణ చెప్పాల్సింది పోయి యువతనే అవమానించడం దుర్మార్గమని మండిపడ్డారు.రఘునందన్ రావు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని దేశ యువతకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, కేంద్ర ప్రభుత్వంలోని అన్ని ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే యువతను సమీకరించి దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు విజయ్,నాయకులు దినేష్,అరవింద్,సతీష్,వాసు, తదితరులు పాల్గొన్నారు.

# నిద్రమత్తులో విద్యాశాఖ అధికారులు



జనసైన్యం సిటి

రాష్ట్ర విద్యాశాఖ అధికారులు నిద్రమత్తులో ఉన్నారని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ పేర్కొన్నారు జీవో నెంబర్ 1 ను పూర్తిగా విస్మరించి ప్రైవేట్ కార్పొరేటర్ పాఠశాలలు ధనాచనే ధ్యేయంగా డి .ఎఫ్. ఆర్. సి అనుమతి లేకుండానే ఇష్టానుసారంగా ఫీజులు లక్షల్లో పెంచి విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రుల లో ఇబ్బంది పెడుతున్నారని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలు పీజీ దోపిడీని అరికట్టడంలో విద్యాశాఖ అధికారులు పూర్తి వైఫల్యం చెందారని ధ్వజమెత్తారు. ప్రైవేటు విద్యాసంస్థలు అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా ఐఐటి ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ఈ టెక్నో పేర్లతో ప్రచారాలు నిర్వహిస్తూ విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షిస్తూ లక్షల్లో ఆర్థిక దోపిడి గురి చేస్తున్నారని దీనిమీద విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం వారు నిద్రమత్తులో ఉన్నారా..? లోపాయికారీ ఒప్పందమా అని మంది పడ్డారు ప్రకటనలకే పరిమితమైన విద్యాశాఖ అధికారులు అనేక ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల ఏదేచ్ఛగా పాఠ్యపుస్తకాలు డ్రెస్ మెటీరియల్ అమ్ముతున్న పాఠశాల విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించకుండా పరోక్షంగా వారికి సహకరించే విధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. సీబీఎస్ఈ అప్పిలేషన్ ఒక చోట సూచించి దానికి అనుబంధంగా అనేక బ్రాంచ్లు ఏర్పాటు చేస్తున్నారని అధికారుల దృష్టికి వచ్చిన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..? అని ప్రశ్నించారు ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయకపోవడంతో లక్షల ఫీజులు వసూలు చేస్తూ మరియు డొనేషన్ల పేరుతో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని దీనిపై వెంటనే ఉన్నత అధికారులు స్పందించాలి. ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి ఖాళీ ఉన్న ఉపాధ్యాయ పోస్టులు పెట్టిన భర్తీ చేయాలని మరియు పూర్తిస్థాయిలో జిల్లా విద్యాశాఖ అధికారులను మండల విద్యాశాఖ అధికారులు నియమించాలని లేనిపక్షంలో బీసీ సంక్షేమ సంఘం మరియు అనుబంధ సంఘాలు జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులే అత్యంత ప్రతిభావంతులు



**జనసైన్యం సిటి**

ప్రభుత్వ పాఠశాలల్లో బోధన చేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులే అత్యంత ప్రతిభావంతులని మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని హై స్కూల్ భవనంలో ఉషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్యకు, ఇతర పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆయన రాత (నోట్ బుక్కులు) పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, అనుభవం, అంకిత భావం, అత్యధిక విద్యార్హతలు కలిగిన ప్రతిభావంతులైన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల చేత విద్యా బోధన చేయిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల పట్ల మోజును విడనాడి, తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలను కల్పించడంతోపాటు నిత్యం ప్రభుత్వ పాఠశాలలను పర్యవేక్షిస్తూ పిల్లల్లో అత్యధిక విద్యా ప్రమాణాలను పెంచుటకు అహర్నిశలు పనిచేస్తున్నామన్నారు. ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి సంపాదించిన వేలాది రూపాయలను వృధా చేసుకోకుండా, వాటిని పిల్లల పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసుకోవాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తూ అద్భుతమైన ఫలితాలను సాధిస్తున్నారని అందుకు ఎస్ఎస్సి ఫలితాలే నిదర్శనమని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పిల్లలకే భవిష్యత్తులో అనేక విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉంటాయని, అందుకే తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మహేష్, ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఇతర ఉపాధ్యాయులతో పాటు సిఆర్పిలు చందర్, ఉయ్యాల వీరయ్య, కుంట కుమారస్వామి, చంద్రకళ, రమేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**జనసైన్యం సిటి**

ఇల్లంతకుంట: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (AISF) రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండల విద్యాధికారి (M E O) శ్రీనివాస్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, విద్యార్థుల హక్కులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. విద్యను వ్యాపారంగా మార్చే ధోరణిని అరికట్టాలని, విద్యార్థులు మరియు తల్లిదండ్రులపై పెరుగుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల ఖాళీలు, తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవేట్ పాఠశాలలో యూనిఫాంలు, పుస్తకాలు, స్టేషనరీ వస్తువుల విక్రయాలు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి. గుర్తింపు లేని మరియు ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి. ఏఐఎస్ఎఫ్ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని, సమస్యలు పరిష్కారం కాకపోతే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సొల్లు సాయి కుమార్ నాయకులు ఏం.రాజశేఖర్, ఏనుగుల అరవింద్ పాల్గొన్నారు.

## మహమ్మాయిదేవి దేవాలయమును సందర్శించిన వీరభద్ర స్వామి, లక్ష్మీ దంపతులు



**జనసైన్యం సిటిం**

కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా కంది మల్లయ్య పల్లె శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఎనిమిదవ తరం మనవడు శ్రీశ్రీశ్రీ వీరభద్ర స్వామి, శ్రీమతి లక్ష్మి దంపతులు వారు ఎలగందుల గ్రామంలో గాల అతి పురాతన శ్రీ మహమ్మాయిదేవి దేవాలయం ను సందర్శించి అమ్మవారికి దర్శించుకున్నారు . స్వామివార్లను ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయ విశిష్టతను వివరించారు. ఆలయం దగ్గరికి వచ్చిన భక్తులకు గురుదేవులు శ్రీ వీరభద్రస్వామి వారు ప్రత్యేకంగా ఆశీర్వచనాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీ గుండోజు లక్ష్మణ్ చారి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ చిలుకూరి తిరుపతాచార్యులు మరియు కమిటీ సభ్యులు, విశేష భక్తులు పాల్గొన్నారు. జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీ గుండోజు లక్ష్మణ్ చారి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ చిలుకూరి తిరుపతాచార్యులు మరియు కమిటీ సభ్యులు, విశేష భక్తులు పాల్గొన్నారు.

## కుమ్మర వృత్తి దారుల ఆరోగ్య భద్రత కొరకు ప్రత్యేక ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి.



నేదునూరి కనకయ్య

తెలంగాణ రాష్ట్రములో దాదాపు 5లక్షల జనాభా కలిగిన కుమ్మర్లు.రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల్లో అత్యంత వెనుకబడినవారు. సంప్రదాయ వృత్తిని నమ్ముకొన్న కష్టజీవులు. మట్టిని నమ్ముకొని కుమ్మర వృత్తిపై జీవిస్తున్న వృత్తిదారుల జీవన భద్రతకు సంబంధించిన ప్రమాద బీమా పథకాన్నీ ప్రభుత్వం అమలుచేయాలి.

కుమ్మర వృత్తి ప్రజారోగ్యం పర్యావరణ పరిరక్షణ

సమాజంలో ప్రజారోగ్యానికి దోహధపడే మట్టి పాత్రలు కుండలు తయారు చేస్తూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్నారు. మట్టి పాత్రలను ఉత్పత్తి చేస్తూ భారత దేశ నాగరికత వారసత్వాన్నిరక్షిస్తున్నారు.హిందూ పండుగల్లో బోనాలు పూజకుకావలసిన ప్రతిమలు తయారు చేస్తూ దేశసంస్కృతిని కాపాడుతున్న కుమ్మర వృత్తి కార్మికులు అనేక రకాల ప్రాణ పాయ ఆరోగ్య ప్రమాదాల అంచున జీవిస్తున్నారు. శారీరక శ్రమతో కూడిన కుమ్మర వృత్తిలో పనిచేస్తున్న కుమ్మర వృతి కార్మికులు అనేక ప్రమాదాలు ఎదుర్కొంటున్నారు.

**మట్టి తవ్వకాలలో ముప్పు**

కుండల మట్టి పాత్రల తయారీకి అవసరమైన ప్రత్యేకమైన మట్టి కోసం చెరువులు గుట్టల వద్ద లోతైన తవ్వకాలు జరిపేటపుడు అకస్మాత్తుగా మట్టి దిబ్బలు కూలి కార్మికులు సజీవ సమాధి అవుతున్న సంఘటనలు జరుగుతున్నాయి.

**బట్టీలు (ఆవాలు/ వాము)వద్ద ప్రమాదాలు**

మట్టి పాత్రలను అధిక ఉష్ణోగ్రత వద్ద కాల్చే ప్రక్రియలో భాగంగా అగ్ని ప్రమాదాలు జరిగి ఒళ్ళు కాలిపోయిన సంఘటనలు జరగడం శోచనీయం.

రవాణా నష్టాలు కుమ్మర వృత్తిదారులు కష్టపడి

తయారు చేసిన మట్టి పాత్రలను మార్కెట్లకు (సంతలకు) తరలించే క్రమంలో జరిగే రోడ్డు ప్రమాదాల వల్ల ఎంతో మంది మృత్యువాత పడుతున్నారు.అనేక కుమ్మర వృత్తిదారుల కుటుంబాలు సభ్యులను కోల్పోయి రోడ్డున పడుతున్నారు .

**ఆరోగ్య నష్టాలు మరియువైకల్యం**

ఆక్యుపేషనల్ హెల్త్ సర్వే ప్రకారం కుమ్మర వృత్తి కార్మికులు నిరంతరం వంగి శ్రమించడం వల్ల దాదాపు 80 శాతంపైగా కుమ్మర కార్మికులు తీవ్రమైన వెన్నుపాము కీళ్ల వ్యాధులతో బాధప డుతున్నారని తేలింది.

ఇందులో 24.5% మందికి పైగా వయసు పై బడక ముందే నడుము కింది భాగం పక్షవాతం లేదా శాశ్వత వైకల్యానికి గురై పనిచేయలేని స్థితికి చేరుకుంటున్నారు.

బట్టీల పొగ మట్టిలోని సిలికా కణాల స్వాసించడం వల్ల 30 శాతం మంది ఉబ్బసం సిలికోస్ వంటి దీర్ఘకాలిక శ్వాస కోశ వ్యాధుల బారిన పడుతున్నారు.

ఆర్థిక భద్రత ప్రపంచీకరణ కార్పోటీకరణ ప్రభావం వల్ల మార్కెట్లో ప్లాస్టిక్ వస్తువుల అమ్మకం పెరిగింది. ప్లాస్టిక్ అల్యూమినియం పాత్రల వల్ల మట్టి పాత్రలు ఉత్పత్తులు పోటీ ఎదుర్కొంటున్నాయి. కుమ్మర్ల ఉత్పత్తులకు డిమాండ్ తగ్గింది.ఆదాయం తగ్గింది. వృత్తిని వదిలి పట్టణాలకు వలస పోతున్నారు. కుటుంబంలో సంపాదించే ఏకైక వ్యక్తి ప్రమాదానికి గురైతే ప్రైవేటు వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలు అప్పుల పాలవుతున్నాయి. అప్పులు తీర్చక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

కుమ్మర వృత్తిని ప్రమాద వృత్తిగా గుర్తించాలి

ఇప్పటికే ప్రభుత్వం గీత కార్మికులకు మత్స్య కార్మికులకు చేనేత కార్మికులు అందిస్తున్న తరహాలోనే ప్రమాద తీవ్రత గల కుమ్మర వృత్తిని గూడ గుర్తించి ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలి .

**ప్రత్యేక ప్రమాధ బీమా పథకం**

బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ కుమ్మర కార్పొరేషన్ (శాలివాహన) ద్వారా ప్రతి గుర్తింపు పొందిన కుమ్మర వృతి వృత్తిదారునికి 5 లక్షల రూపాయలు ఉచిత ప్రమాద బీమా కల్పించాలి.

వైఖల్య పరిహారం కుమ్మర వృత్తిదారులకు ప్రమాదవశాత్తు పాక్షిక లేదా శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ”2’50’000 ఆర్థిక సాయం అందించాలి .ఉచిత వైద్య సౌకర్యం వృత్తిపరమైన శ్వాసకోశ కీళ్ల వ్యాధులతో బాధపడే కార్మికులకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత కార్పొరేట్ వైద్యం సేవలు అందించాలి



ప్రత్యేక హెల్త్ కార్డులు జారీ చేయాలి.

కుమ్మర వృత్తి దారులకు

**లేబర్ కార్డ్స్ ఇవ్వాలి**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక మంత్రిత్వ శాఖ కుమ్మర వృత్తిదారు లను కార్మికులుగా గుర్తించి ప్రమాద బీమా ఆరోగ్యబీమా పథకాలు వర్తింప చేయాలి.

**కుమ్మర బీమా పథకం ప్రవేశ పెట్టాలి**

దేశానికి అన్నం పెట్టే రైతన్నకు రైతు భీమా ఉన్నట్లే కుమ్మర వృత్తిపై ఆదారపడిన కుమ్మర/ కుటుంబాలకు శాలివాహన/ కుమ్మర బీమా పథకాన్ని వర్తింపజేసి ఆదుకోవాలి.

ఇఎస్ఐ’ ఉచిత ఆరోగ్య బీమా.ప్రమాద బీమా పథకాలు వర్తింప చేయాలి.ఆర్థికన్యాయం సాంఘిక న్యాయం కల్పించాలి

కుమ్మర వృత్తి దారులకు వృత్తిపరమైన ఆరోగ్య సమస్యల నుండి రక్షించి కుమ్మర వృత్తిదారులకు ఆర్థిక న్యాయం సాంఘిక న్యాయం కల్పించాలి .




# కేంద్రం మరో బిగ్ షాక్..! రాయితీ గ్యాస్ సిలిండర్లకు భారీ కోత?





**జనసైన్యం సిటి**

దేశవ్యాప్తంగా పెరుగుతున్న వంటగ్యాస్ ధరల నడుమ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రస్తుతం అమల్లో ఉన్న గ్యాస్ సబ్సిడీ విధానంలో భారీ మార్పులు చేయాలని కేంద్రం యోచిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఇప్పటి వరకు అందిస్తున్న రాయితీ గ్యాస్ సిలిండర్ల సంఖ్యను గణనీయంగా తగ్గించే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు ఏడాదికి 12 ఎల్పీజీ (LPG) గ్యాస్ సిలిండర్లపై సబ్సిడీ అందిస్తోంది. అయితే కొత్త ప్రతిపాదన ప్రకారం ఈ సంఖ్యను సగానికి సగం కాకుండా మరింత తగ్గించి కేవలం 4 సిలిండర్లకే పరిమితం చేసే యోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో మిగిలిన సిలిండర్లను వినియోగదారులు మార్కెట్ ధరలకు కొనుగోలు చేయాల్సి రావచ్చని చెబుతున్నారు.ప్రస్తుతం ప్రభుత్వం ఒక్కో గ్యాస్ సిలిండర్‌పై సుమారు రూ.200 నుంచి రూ.300 వరకు సబ్సిడీ అందిస్తోంది. ఈ లెక్కన ఇప్పటివరకు 12 సిలిండర్లకు లభిస్తున్న రాయితీ వల్ల కుటుంబాలకు కొంత ఆర్థిక ఉపశమనం లభిస్తోంది. కానీ సబ్సిడీ సిలిండర్ల సంఖ్యను కేవలం నాలుగుకే పరిమితం చేస్తే మధ్యతరగతి, పేద కుటుంబాలపై ఆర్థిక భారం మరింత పెరిగే అవకాశముంది.

అధికార వర్గాల సమాచారం ప్రకారం ఈ మార్పులు ప్రధానంగా పేద, నిజమైన అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే సబ్సిడీ ప్రయోజనాలు లక్ష్యబద్ధంగా చేరేలా చేయాలనే ఉద్దేశంతో చేపట్టే అవకాశముందని తెలుస్తోంది. ప్రభుత్వం వ్యయ నియంత్రణ, సబ్సిడీ లీకేజీల నివారణ, నిజమైన అర్హులకు ప్రయోజనాలు అందించడంపై దృష్టి పెట్టినట్లు సమాచారం.ప్రస్తుతం హైదరాబాద్ సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో 14.2 కిలోల గృహ వినియోగ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధర రూ.900 నుంచి రూ.1000 మధ్య కొనసాగుతోంది. హైదరాబాద్‌లో ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర సుమారు రూ.994గా ఉంది. సబ్సిడీ పొందుతున్న వారికి కొంత మేర భారం తగ్గుతున్నప్పటికీ, కొత్త విధానం అమల్లోకి వస్తే మిగతా సిలిండర్లకు పూర్తి ధర చెల్లించాల్సి రావడం వల్ల సామాన్య కుటుంబాల నెలవారీ ఖర్చులు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఇక దేశంలో ఉజ్వల పథకం కింద కోట్లాది కుటుంబాలు గ్యాస్ సబ్సిడీ ప్రయోజనాలు పొందుతున్నాయి. 2016లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా పేద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించి వంటగ్యాస్ వినియోగాన్ని పెంచేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ప్రస్తుతం ఉజ్వల లబ్ధిదారులకు ప్రత్యేక సబ్సిడీలు కూడా అమల్లో ఉన్నాయి.అయితే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న "ఇక ఏడాదికి కేవలం 4 సిలిండర్లకే సబ్సిడీ" అనే వార్తపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అధికారిక ఉత్తర్వులు లేదా ప్రకటన వెలువడే వరకు ఈ సమాచారాన్ని పూర్తిగా నిజమని భావించరాదని నిపుణులు సూచిస్తున్నారు. కేంద్రం నుంచి స్పష్టత వచ్చిన తర్వాతే అసలు పరిస్థితి ఏంటో వెల్లడయ్యే అవకాశం ఉంది.

# తల పొగరు



పర్వతారోహణలో తల వంచి..
అధిరోహించే సాహసికుడు
పర్వత శిఖరం దిగేందుకు....
తల వెనక్కి వంచుతాడు
ఎదిగేందుకు మనుషులు..
తల దించుకొని లక్ష్యం చేరితే..
తల పొరుగుతో ఫోజు కొట్టే వాళ్లు..
పతన పాతాళంలోకి దిగజారుతారు !
ఇంట్లో ఆడ బిడ్డ లక్ష్మి అయితే...
అబ్బాయి దీపక్ అవుతాడు
ప్రేమ, కరుణల చిరునామా అమ్మాయి

బాధ్యత, సంఘర్షణ వలలో అబ్బాయి
ఇంటిని ఆనంద నిలయంగా మార్చి..
రేపటి ఆశల దీపాలకు చమురు అవుతారు !
నీ విలువను లెక్కించని వారిని..
నువ్వెప్పుడూ పట్టించుకోకు నేస్తం
వజ్రం విలువకు పరిచయం అక్కర్లేదు
మనం చేసే పనులే మన గుర్తింపు
సత్కర్మల గొడుగులే శ్రీరామ రక్ష
సదాలోచనలే ప్రశాంత జీవనాలు !

మధుపాళీ

## కోహెడ మండల పరిధిలోని గ్రామాలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ



**జనసైన్యం సిటి**

కోహెడ మండల కేంద్రంలో మన ఎమ్మెల్యే మరియు రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖల మంత్రి గౌ శ్రీ పొన్నం ప్రభాకర్ అన్న గారి ఆదేశానుసారం కోహెడ మండల పరిధిలోని గ్రామాలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది..పంపిణీ అనంతరం నాయకులు మాట్లాడుతూ.గ్రామాల్లో యువత క్రీడల్లో రానించటం కొరకు మరియు ముఖ్యంగా శారీరక మరియు మానసిక ఉల్లాసంగా మరియు ఉత్సాహంగా ఉండటం కొరకు  పంపిణీ చేస్తున్నామని అన్నారు ఈ పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు మార్కెట్ చైర్మన్ , వైస్ చైర్మన్ , స్థానిక సర్పంచ్, సీనియర్ నాయకులు, మార్కెట్ డైరెక్టర్లు, గ్రామాల సర్పంచులు మరియు గ్రామ శాఖ అధ్యక్షులు మరియు యూత్ కాంగ్రెస్ మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో ప్రతి గ్రామానికి బస్సు నడవాలి



**జనసైన్యం సిటి**

చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం గారు నేడు కరీంనగర్‌లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆర్.టి.సి రీజనల్ మేనేజర్ బి. రాజు గారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ రీజనల్ ఆఫీసర్ భూపతి రెడ్డి, 1 డిపో మేనేజర్ శ్రీమతి విజయ మాధురి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఏ గ్రామానికీ సరైన బస్సు సౌకర్యం కల్పించలేదని, ఆర్టీసీని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. చొప్పదండి నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని, ప్రజా రవాణా వ్యవస్థను పటిష్టం చేయాలని ఆర్.టి.సి అధికారులకు సూచించారు.

ఎమ్మెల్యే  చేసిన కీలక  సూచనలు:

కెనాల్‌ల వద్ద భద్రత: ప్రమాదాలకు అవకాశం ఉన్న కెనాల్‌లపై అల్యూమినియం సేఫ్టీ వాల్స్‌ను వెంటనే నిర్మించి ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి.

బస్సు సర్వీసుల పునరుద్ధరణ: నిలిపివేసిన మోడల్ స్కూల్ బస్సులు, నైట్ హాల్ట్ బస్సులను తక్షణమే పునరుద్ధరించాలి. బస్ స్టాప్‌లు, మౌలిక సదుపాయాలు: ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు అవసరమైన చోట్ల కొత్త బస్ స్టాప్‌లు ఏర్పాటు చేయాలి. అన్ని బస్ స్టేషన్లు, బస్ స్టాప్‌ల వద్ద తాగునీరు, టాయిలెట్లు ఉండేలా చూసుకోవాలి.

విద్యార్థుల సౌకర్యం: స్కూళ్లు, కాలేజీల సమయాల్లో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఉదయం, సాయంత్రం వేళల్లో తప్పనిసరిగా బస్సులు నడపాలి.

ప్రతిపాదించిన నూతన బస్సు రూట్లు:

ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం గారి ప్రతిపాదనల మేరకు క్రింది 14 మార్గాలలో నూతనంగా ఆర్.టి.సి బస్సులను నడపాలని నిర్ణయించారు:

1.  జగిత్యాల నుండి పెగడపల్లి వయా: తక్కల్లపల్లి, మనాల.2.  జగిత్యాల నుండి వేములవాడ వయా: రాజారాం, పోతారం, రామన్నపేట, నూకపల్లి, మల్యాల ఎక్స్ రోడ్.3.  జగిత్యాల నుండి కరీంనగర్ వయా: రాంపూర్, ఓబులాపూర్, గొర్రెగూడెం, రామ్‌సాగర్, కొడిమ్యాల్.4.  కరీంనగర్ నుండి గంగాధర వయా: బురుగుపల్లి, లింగంపల్లి, ర్యాలపల్లి, చెర్లపల్లి, కుర్మపల్లి, కొండాయపల్లి, చెర్లపల్లి, లక్ష్మీదేవిపల్లి.5.  కరీంనగర్ నుండి బావుపేట వయా: నాగుల మల్యాల, ఆచంపల్లి, చిన్న ఆచంపల్లి, గర్షకుర్తి, తాటిజెర్రి, ఉప్పరమల్లియల్, కురిక్యాల -- గంగాధర బ్లాక్.6. కరీంనగర్ నుండి గోపాల్‌రావుపేట నుండి ముప్పడిపల్లి వయా: పెండలానిపల్లి, సర్వారెడ్డిపల్లి, మర్రిగడ్డ, నర్సింహులపల్లి.7.  కరీంనగర్ నుండి గంగాధర బ్లాక్ వయా: బురుగుపల్లి, తిమ్మలాపూర్, నర్సింహులపల్లి, మర్రిగడ్డ, సర్వారెడ్డిపల్లి, పెండలానిపల్లి, ముప్పడిపల్లి.8.  కరీంనగర్ నుండి కొదురుపాక, జగ్గారావుపల్లి, దేశాయిపల్లి వయా: బోయినపల్లి.9.  కరీంనగర్ నుండి గోపాల్‌రావుపేట వయా: చొప్పదండి, మంగళపల్లి.10. కరీంనగర్ నుండి కత్నపల్లి వయా: గుమ్లాపూర్, సత్రాజ్‌పల్లి.11. వేములవాడ నుండి కరీంనగర్ వయా: రామన్నపల్లి, దేశాయిపల్లి, మార్లపేట, గర్షకుర్తి, ఆచంపల్లి, గట్టుబూత్కూర్, గుడ్డేలుగులపల్లి, వెలిచాల.12. వేములవాడ నుండి నల్లగొండ, మల్లాపూర్, మల్కాపూర్, తిప్పయపల్లి వయా: గంగాధర.13. కరీంనగర్ నుండి విలాసాగర్ వయా: మార్లపేట, బోయినపల్లి.14. పుదూర్ నుండి గౌరాపురం, నర్సింహులపల్లి.ఈ రూట్లలో బస్సు సర్వీసులను త్వరలో ప్రారంభించి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే  ఆర్.టి.సి అధికారులను ఆదేశించారు.

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ .
టేబుల్ టెన్నిస్ .చెస్
.క్యారం బోర్డు రంగంలో
ఆసక్తిగలవారికి గంటకు
300 రూపాయల చొప్పున
కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్
టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు
ఇవ్వబడును. ముందస్తు బుకింగ్
చేసుకున్న వారికి ఇవ్వబడును
బుకింగ్ చేసుకోవాల్సిన
ఫోన్ నెంబర్
9246966660






## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి
రాత్రి 10 గంటల వరకు

మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం



వెంకటేష్ ధనుష దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు



శ్రీరామ్ కు జన్మదిన శుభాకాంక్షలు

## ఓటమి చెందినా.. మాట తప్పని గాజుల మహేష్



**శంకరపట్నం జన సైన్యం :**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల పరిధిలోని మొలంగూర్ గ్రామానికి చెందిన గాజుల మహేష్ గ్రామ సర్పంచ్ గా స్వల్ప ఓట్ల మెజార్టీతో ఓటమి చెందాడు.ఎన్నికల హామీలలో భాగంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి 10 వేలు ఆడపిల్ల జన్మిస్తే 5వేల రూపాయలు అందిస్తానని ప్రకటించడం జరిగింది.స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయినప్పటికీ,ఇచ్చిన మాట తప్పకుండా గ్రామానికి చెందిన దాసారపు ఎల్లయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబానికి మంగళవారం రూ.10 వేల రూపాయల ఆర్థిక సాయం చేసి ఉదారత చాటుకున్నాడు.ఇచ్చిన మాట తప్పకుండా మాట నిలబెట్టుకున్న మహేష్ ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా వ్యాప్తికి ఓ అద్భుత వరం - బాల్‌పాయింట్ పెన్

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

(10 జూన్ "జాతీయ బాల్‌పాయింట్ పెన్ దినోత్సవం" సందర్భంగా)



పలక, బలపంతో అక్షరాలు దిద్దిన తర్వాత పెన్ను పట్టుకునే అర్హత వస్తుంది మనందరికీ. బలపం రాతలను చెరప వచ్చేమోగాని పెన్నుతో రాసిన రాతల్ని కొట్టి వేయవచ్చు కాని అసలే చెప్పలేం. అలా అక్షరాభ్యాసం నుంచి అంతిమ గడియల వరకు మన జేబుకు ఓ అలంకారమై, మనకు తెలియకుండానే మన గౌరవాన్ని పెంచుతోంది విలువైన మన ఆత్మీయ నేస్తమైన పెన్ను లేదా కలం. నాటి పాళీ ఇంకు పెన్ను అంతరించి నేడు బాల్ పాయింట్ పెన్ను రాజ్యమేలుతోంది. అలా రాయడానికి నేడు అందుబాటులో ఉన్న ఏకైక ఉత్తమ సాధనం "బాల్‌పాయింట్" పెన్ లేదా "బాల్ పెన్" అని మనకు తెలుసు. చిన్నారి నుంచి పండు ముసలి వరకు అందరి హస్త భూషణం బాల్ పెన్. బాల్ పెన్‌ను చూడని, స్పృశించని వారు ఉంచారా ! విద్యా బోధన, విద్యావంతుల జేబు భూషణం, వ్యాపార గణాంకాల పునాది, సమాచార వితరణశీలి పెన్ను మాత్రమే. నేడు ప్రపంచవ్యాప్తంగా పెన్ను అంటేనే బాల్‌పాయింట్ పెన్ అనేది నిర్వివాదాంశం. గత ఎనిమిది దశాబ్దాలకు పైగా మన ఇంటి నేస్తం అయ్యింది బాల్ పెన్ను. గతంలో ఇంకులో ముంచి రాసుకునే పన్నులు, సిరా నింపి రాసుకునే పన్నులను చూసాం. నేడు ఇంకా పెన్ను అంతరించిపోయింది. బాల్‌పాయింట్ పెన్ను మన నిత్య నేస్తం అయ్యింది.

**జాతీయ బాల్‌పాయించ్ పెన్ దినోత్సవం:**


1888లో జాన్ లావుడ్ అనే శాస్త్రవేత్త ఇంకు పెన్నును కనుగొనడం జరిగింది. ఇంకు పెన్ను వాడుకలో వచ్చిన అసౌకర్యాల వల్ల మరో మెరుగైన పెన్ను అవసరం ఏర్పడింది. 1938లో "లాజ్లో బిరో" అనే హంగేరియన్ జర్నలిస్టు బాల్‌పాయింట్ పెన్నులు తెలిసాయి రూపొందించడం, తర్వాత 10 జూన్ 1943న తన సోదరుడు ఇంజనీర్ "జియార్జీ బిరో"తో కలిసి బాల్పాయింట్ పెన్నును పెటెంట్ చేయడం జరిగింది. ఈ పరమ అద్భుత ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి ఏట 10 జూన్‌న ప్రపంచ దేశాలు "జాతీయ బాల్‌పాయింట్ పెన్ దినోత్సవం (నేషనల్ బాల్‌పాయింట్ పెన్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. జాతీయ బాల్ పాయింట్ పెన్ దినం వేదికగా పెన్నులు కృతజ్ఞతలు తెలపడం, వివిధ రకాల పెన్నుల ప్రదర్శనలు, పెన్నులను అలంకరించి కృతజ్ఞతలు తెలపడం, పెన్‌తో మన ఆప్తులకు ఉత్తరం రాయడం, పెన్ను ప్రాధాన్యాన్ని గూర్చి వ్యాసం రాయడం, బాల్ పెన్ ఆవిష్కర్తలకు కృతజ్ఞతలు తెలపడం లాంటి కార్యక్రమాలను నిర్వహించవచ్చు.

**రాయడానికి చవకైన ఏకైక ఉత్తమ సాధనం:**

నాటి నుంచి నేటి వరకు విద్యాలయాలు, విద్యావంతులు, వ్యాపారవేత్తలు, కార్యాలయాలు, ఉత్తర ప్రత్యుత్తరాలు, అన్ని వర్గాల ప్రజలు/యువా/పిల్లలకు ఆత్మీయ నేస్తంగా, గౌరవాన్ని పెంచే చవకైన సాధనంగా, జేబుకు అలంకారంగా బాల్‌పాయింట్ పెన్ను అపార అద్వితీయ సేవలను అందిస్తున్నది. బాల్‌పాటింట్ పెన్ సాధనంగా విద్యా బోధనలు, సాంస్కృతిక వికాసం, ఆర్థిక వ్యవస్థలు, సగటు మనిషి జీవనశైలిలో ఓ అవిభాజ్య భాగం అయ్యింది. ఒక్క బాల్‌పాయింట్ పెన్‌తో దాదాపు 50,000 పదాలు రాస్తూ 100 పేజీల వరకు రాయవచ్చు. ప్రతి ఒక్కరు సాలీనా సగటున 4.3 బాల్ పెన్నులను వాడడం జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా సెకనుకు 125 బాల్ పెన్నుల అమ్మకాలు జరుగుతున్నాయి. పలు రకాల బ్రాండ్లు, అద్భుత ఆకృతులు, ఆకర్షణీయ కళా సంపదలతో బాల్ పెన్నులు మనకు అందుబాటులో ఉన్నాయి. తరగతి గది గుండెకాయ బాల్ పెన్ అని తెలుసుకోవాలి. అందరికీ చవకగా అందుబాటులో ఉన్న బాల్‌పాయింట్ పెన్నులు నమ్మకమైన, నాణ్యమైన, మృదు రాతల ధారలు పారిస్తున్నాయి. తేలికగా పేపరుపై పారడం, సులభంగా ఆరిపోవడం, అందమైన రాతలకు వారధిగా కావడం బాల్ పెన్ను ప్రత్యేకతలుగా పేర్కొనాలి. ఆకర్షణీయమైన రంగులు, వివిధ కళాకృతులతో నేడు బాల్ పెన్నులు పిల్లలు/యువతలో చదుకోవాలనే, రాయాలనే ఉత్సుకతను ప్రేరేపిస్తున్నాయి. నేడు అందమైన బాల్‌పాయింట్ పెన్నులు వ్యక్తుల స్థాయిని, వ్యక్తిత్వాలను చెప్పకనే చెబుతున్నాయి. మన జేబులో చేరిన పెన్ను మన హృదయ ఉపరితలంపై నాట్యమాడుతూ మనకు సమోన్నత గౌరవాన్ని ఆర్జించి పెడుతున్నాయి. మన జీవితంలో ఒక విడదీయరాని భాగమైన బాల్‌పాయింట్ పెన్నులను పూజాగదిలో ఇష్టదైవం ముందు పెట్టి మనకు విజ్ఞాన వివేకాలను అందించమని వేడుకుందాం. మన బాల్‌పాయింట్ పెన్నుకు శతకోటి వందనాలు అర్పిద్దాం, సన్మార్గంలో నడిచే ధైర్యాన్ని ఇవ్వమని వేడుకుందాం.

# కరీంనగర్ టూ వేములవాడ హైవేపై దారి ఇబ్బందులు

**జనసైన్యం సిటి**



కరీంనగర్ కొత్తపల్లి,బౌవుపేట్ ప్రధాన రహదారిపైన డ్రైనేజీ వాటర్ రోడ్ కు ఇరువైపులా ప్రవహించడం వలన కరీంనగర్ నుండి వేములవాడ, సిరిసిల్ల వెళ్లే వాహనదారులు ట్రాఫిక్ జామ్ అవడం వలన చాలా ఇబ్బంది పడవలసి వస్తుంది అని వాపోతున్నారు .పాదాచరులు సైతం ఇబ్బందులకు గురి అవుతున్నారు ఈ సమస్యపై అధికారులు వెంటనే స్పందించి ప్రాబ్లెమ్ క్లియర్ చేయాలనీ కమాన్ పూర్ . బాబుపేట. ఎలగందుల కాజీపూర్ వేములవాడ వెళ్లే ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# ప్రైవేట్ స్కూళ్లలో, ఆసుపత్రులలో ఫీజుల దోపిడిని అరికట్టాలి

**జనసైన్యం సిటి**
కరీంనగర్ పట్టణంలో విచ్చలవిడిగా ప్రైవేటు ఆసుపత్రులు, ప్రైవేటు పాఠశాలలు పుట్టగొడుగుల వెలిశాయని, అవసరం ఉన్నా లేకున్నా సిటి స్కాన్,ల్యాబ్ పరీక్షల పేరిట వేల రూపాయల దండకుంటున్నారని, పేషంట్ల ఆర్థిక పరిస్థితిని ఆర్.ఎం.పి, పిఆర్వోల ద్వారా తెలుసుకొని లక్షలాది రూపాయలు వసూళ్లు చేస్తూ మెడికల్ మాఫియాగా ఏర్పడి పేషంట్ల డబ్బులను పంచుకు తింటున్నారని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం ఒక ప్రకటనలో అన్నారు.నగరంలో బిర్లా ఓపెన్ మైండ్, ఎక్స్లోరిక, టెక్నో,ఈ టెక్నో, లాంటి విద్యాసంస్థలు LKG, UKG నుండే లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని, స్కూలు పుస్తకాలు, నోట్ బుక్స్, బెల్టు, టై , యూనిఫారాలు యాజమాన్యాల తయారు చేయిస్తూ అక్రమంగా దోచుకుంటున్నారని నియంత్రణకు పటిష్ట చట్టం చేయాలని అన్నారు సిపిఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, పాఠశాలలను సందర్శిస్తామని అక్రమంగా ఫీజులు వసూలు చేస్తే ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని అన్నారు. సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో రానున్న 3 నెలల పాటు ప్రజా సమస్యలపై క్యాంపియన్ నిర్వహిస్తామని అన్నారు.



## రన్నింగ్ కాలమ్



అఫ్గాన్ తో ఏకైక టెస్టు
మూడోరోజే ముగిసింది
చారిత్రాత్మక విజయంతో
మనపతాక మురిసింది

మానవ్ సుథార్ కొల్లగొట్టిన
ఆరువికెట్ల ఆరంగేట్రం
బ్యాటర్లు కోలుకోకుండా
బిగించిన స్పిన్ చట్రం

-పెనుగొండ బసవేశ్వర్..

## చెత్తాచెదారంతో మరో డంపింగ్ యార్డును తలపిస్తున్న "హిందూపురి "



**జనసైన్యం సిటి**

నగరంలోని ఆర్టీసీ వర్క్ షాప్ క్వాటర్స్ ప్రాంతంలోని హిందూ పురి ప్రాంతం గత 12 ఏళ్లుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది. దాదాపు నాలుగు డివిజన్లకు సంబంధించిన చెత్తాచెదారాన్ని ఇక్కడే వేస్తుండటంతో, ఈ ప్రాంతం కాస్తా మరో డంపింగ్ యార్డ్‌గా రూపాంతరం చెందింది. స్థానిక ప్రజలు తీవ్ర దుర్వాసనతో, దోమల బెడదతో నరకయాతన అనుభవిస్తున్నారు. అధికారులు, పాలకులు మారినా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకకపోవడంతో, 22వ బీజేపీ కార్పొరేటర్ బండ రమణారెడ్డి రంగంలోకి దిగారు. 12 ఏళ్ళ నరకప్రాయంగా మారిన ప్రాంతానికి విముక్తి కల్పించడానికి కార్పొరేటర్ బండ రమణారెడ్డి సమస్యను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యపై వెంటనే స్పందించిన మేయర్ కొలగని శ్రీనివాస్ చెత్తను తరలించడానికి తక్షణం చర్యలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు.. ప్రధానంగా నాలుగు డివిజన్ల చెత్తను ఇక్కడే అడ్డగోలుగా పారబోస్తుండటంతో చుట్టుపక్కల కాలనీ ప్రజలు ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్థానిక బీజేపీ కార్పొరేటర్ బండ రమణారెడ్డి మంగళవారం రోజున ఈ చెత్తను తరలించేందుకు పూనుకున్నారు. తాత్కాలికంగా చెత్తను తరలించడం మాత్రమే కాకుండా, ఇకపై ఇక్కడ నాలుగు డివిజన్ల చెత్తను వేయకుండా మున్సిపల్ అధికారులు శాశ్వత చర్యలు చేపట్టాలని, ఈ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చెత్తను తరలించడానికి చర్యలు తీసుకున్న మేయర్ కోలగని శ్రీనివాస్ ,కార్పొరేటర్ బండ రమణారెడ్డి కి చుట్టుపక్కల కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు..

## రేణుకా ఎల్లమ్మ బోనాలలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి



**జనసైన్యం సిటి**

కరీంనగర్ కార్పోరేషన్ పరిధిలోని దుర్షేడ్ లో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో జరిగిన రేణుకా ఎల్లమ్మ అమ్మవారి బోనాలలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఎల్లమ్మ అమ్మవారి దర్శనం అనంతరం బోనాలలో పాల్గొన్న వారందరూ అమ్మవారి దివ్యాశిస్సులు పొందాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి దయతో రాబోయే వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సంతోషంగా ఉండాలని డ్యాంలు పూర్తి స్థాయిలో నీటితో కలకలలాడాలని అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకెళ్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సాయిని తిరుపతి,బుర్ర హరీష్ గౌడ్,పాలకుర్తి లక్ష్మణ్ గౌడ్,మురళి కృష్ణ,భూమయ్య గౌడ్,సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి ఇచ్చే రక్షణకు సాటి లేదు.



**జనసైన్యం సిటి**

ప్రజా జీవితంలో మనం ఎన్నో పోరాటాలు చేస్తుంటాం. కానీ మన తల్లిపై ఎవరైనా దాడి చేస్తే, ఆ బాధ చాలా భిన్నంగా ఉంటుంది. గత నెల నాకు ఒక విషయాన్ని చాలా లోతుగా అర్థమయ్యేలా చేసింది. రాజకీయ పోరాటాలు, ఒత్తిళ్లు, ద్వేషాలు ఎంత పెరిగినా, చివరికి మన అమ్మ క్షేమంగా, ఆరోగ్యంగా మనతో ఉండటం కన్నా ముఖ్యమైనది మరొకటి లేదని తెలుసుకున్నాను. నా అమ్మకు స్ట్రోక్ రావడం నన్ను లోపల నుంచి తీవ్రంగా కలచివేసింది. ఈరోజు గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ఇచ్చిన "ఏక్ పేడ్ మా కే నామ్" పిలుపు మేరకు మా ఇంట్లో ఒక మొక్క నాటుతుండగా, ఆ క్షణాలన్నీ మళ్లీ నా కళ్ల ముందుకు వచ్చాయి. ఇది కేవలం ఒక మొక్క కాదు. నాకు జీవితంలో అన్నీ ఇచ్చిన నా తల్లి పట్ల ఉన్న ప్రేమకు, కృతజ్ఞతకు, ఆమె నాకు ఇచ్చిన ధైర్యానికి నికి ఇది ఒక ప్రతీక. నా తల్లి విలువను మాటల్లో పూర్తిగా చెప్పలేను. ఈ మొక్క కూడా ఆమె ప్రేమ, త్యాగం, ధైర్యం లాగే బలంగా, అందంగా, చిరస్థాయిగా ఎదగాలని నేను ప్రార్థిస్తున్నాను. " ఏక్ పేడ్ మా కే నామ్ " కార్యక్రమం వెనుక గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి ఆలోచన ఎంతో అందమైన భావోద్వేగాన్ని కలిగి ఉంది. అది ప్రతి భారతీయుడి హృదయాన్ని తాకుతుంది.

నాస్తి మాతృసమం త్రాణం, నాస్తి మాతృసమా ప్రియా॥
("తల్లి ఇచ్చే రక్షణకు సాటి లేదు. తల్లి ప్రేమకు సమానం మరెవ్వరూ లేరు.")

## హుజురాబాద్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కరీంనగర్ సీపీ గౌష్ ఆలం



**జనసైన్యం సిటి**

వార్షిక తనిఖీల్లో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మంగళవారం హుజురాబాద్ ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయానికి విచ్చేసిన సీపీకి సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి. ఈ సందర్భంగా ఆయన కార్యాలయ ప్రాంగణంలో మొక్కను నాటారు.

అనంతరం కార్యాలయాన్ని, పెండింగ్ కేసులు మరియు రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ కీలక ఆదేశాలు మరియు వివరాలను వెల్లడించారు:

సాంకేతికత వినియోగం - జూన్ 15 గడువు:

గౌరవ డీజీపీ గారి ఆదేశాల మేరకు పోలీసింగ్‌లో సాంకేతికతను విరివిగా ఉపయోగించాలని సీపీ స్పష్టం చేశారు. ప్రివెంటివ్ పోలీసింగ్, సీసీటీఎన్ఎస్ 2.0 (జజుచీూ 2.0), 'ఈ-సాక్ష్య' యాప్‌లలో కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను జూన్ 15 లోగా తప్పనిసరిగా పొందుపరచాలన్నారు. పాత పెండింగ్ కేసుల వివరాలతో పాటు, కొత్తగా నమోదయ్యే కేసుల డేటాను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని, కేసుల ఆధారాల సేకరణలో 'ఈ-సాక్ష్య'ను సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు.

భద్రతా ప్రమాణాల సమీక్ష - నోటీసుల జారీ:

గత నెలలో కరీంనగర్ పీఎంజే నగల షోరూంలో జరిగిన దారిదోపిడీ ఘటనను దృష్టిలో ఉంచుకుని కమిషనరేట్ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. జిల్లా మరియు మండల స్థాయిల్లోని నగల దుకాణాలు, బ్యాంకులు, లాడ్జీలు, హోటళ్లలో భద్రతా ప్రమాణాలను సమీక్షించి, సీసీ కెమెరాల ఏర్పాటుపై స్పష్టమైన నిబంధనలు జారీ చేశామని తెలిపారు. భద్రతా లోపాలు ఉన్న యాజమాన్యాలకు ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

నేరాల నియంత్రణ - బేసిక్ పోలీసింగ్:

వలస కార్మికుల డేటా: నేపాలీలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు, ఇతర వ్యక్తుల పూర్తి వివరాలతో కూడిన రికార్డులను కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో మైంటైన్ చేస్తున్నట్లు తెలిపారు.

కార్డన్ అండ్ సెర్చ్: బేసిక్ పోలీసింగ్‌లో భాగంగా అనుమానాస్పద ప్రాంతాలు, రైల్వే స్టేషన్లు, హోటళ్లు, లాడ్జీలలో తనిఖీలు మరియు వాహన తనిఖీలు ముమ్మరం చేశామన్నారు. పాత నేరస్థులపై నిరంతర నిఘా ఉంచినట్లు చెప్పారు.

మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం: డ్రగ్స్ నిర్మూలనకై నార్కోటిక్స్‌లో శిక్షణ పొందిన ప్రత్యేక పోలీస్ డాగ్స్ (జాగిలాలు) సహాయంతో పాన్ షాపులు, హాస్టళ్లు, పబ్లిక్ ప్రదేశాలను తనిఖీ చేస్తున్నామన్నారు. డ్రగ్ టెస్ట్ కిట్‌లు అందుబాటులో ఉన్నాయని, అనుమానితులకు పరీక్షలు నిర్వహించి పట్టుబడితే ఎన్డీపీఎస్ (N D P S) చట్టం ప్రకారం కఠిన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.


మహిళల రక్షణ: మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం 'షీ టీమ్స్', 'స్నేహిత' కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. అలాగే నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాలకు తక్షణమే మరమ్మతులు చేయించి పునరుద్ధరిస్తున్నట్లు పేర్కొన్నారు.

పోలీస్ సిబ్బందికి అభినందనలు:

తనిఖీల్లో భాగంగా హుజురాబాద్ సబ్ డివిజన్ పోలీసుల పనితీరు, రికార్డుల నిర్వహణ పట్ల సీపీ గౌష్ ఆలం సంతోషం వ్యక్తం చేస్తూ "భేష్" అని అభినందించారు. ఈ సమీక్షలో చర్చించిన అంశాలను క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయిలో అమలు చేస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ వార్షిక తనిఖీ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి, ఇన్స్పెక్టర్లు కరుణాకర్, రామకృష్ణ, వెంకట్, శ్రీనివాస్, ఎస్సైలు స్వాతి, ఆవుల తిరుపతి మరియు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రేమ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు



రత్నంకు జన్మదిన శుభాంకాంక్షలు



వొడ్నాల రాజుకు జన్మదిన శుభాకాంక్షలు

# ప్రభుత్వాల అసమర్థతపై యువత ఆగ్రహం



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్

ప్రపంచవ్యాప్తంగా యువత రోడ్లపైకి వచ్చి ఉద్యమిస్తోంది. చదువుకున్న, కలలు కన్న యువతకు ఉపాధి దొరకడం లేదు. ఆర్థిక సంక్షోభం, ద్రవ్యోల్బణం, అసమానతలు, అవినీతి వారి భవిష్యత్తును ముట్టడిస్తున్నాయి. భారతదేశంలో కూడా ఈ ఆగ్రహం తీవ్రరూపం తీసుకుంది. జాతీయ అర్హత సమగ్ర ప్రవేశ పరీక్ష (నీట్), సంయుక్త ప్రవేశ పరీక్ష (జేఈఈ) వంటి ప్రశ్నాపత్రాల లీకేజీలు, పరీక్షల అస్తవ్యస్తతలు లక్షలాది విద్యార్థుల ఆశలను ధ్వంసం చేశాయి. యువత “కాక్రోచ్ జనతా పార్టీ” వంటి సామాజిక మీడియా ఉద్యమాల ద్వారా విద్యా మంత్రి రాజీనామా డిమాండ్ చేస్తూ, దేశవ్యాప్త ఉద్యమానికి సిద్ధమవుతోంది. ఇది కేవలం ఒక పరీక్ష సమస్య కాదు; ఇది దీర్ఘకాలిక నిరుద్యోగం, పాలనా వైఫల్యాలపై తీవ్ర వ్యతిరేకత.

2025-26లో ప్రపంచవ్యాప్తంగా జెనరేషన్-జెడ్ (జెన్-జెడ్) ఉద్యమాలు ఊపందుకున్నాయి. నేపాల్, ఇండోనేషియా, మొరాకో, బంగ్లాదేశ్, కెన్యా వంటి దేశాల్లో యువత రోడ్లపైకి వచ్చి అవినీతి, యువ నిరుద్యోగం, ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) నివేదికల ప్రకారం, ప్రపంచ యువ నిరుద్యోగ రేటు సుమారు 12.4 శాతం వద్ద ఉంది. 260 మిలియన్ యువకులు విద్య, ఉపాధి లేదా నైపుణ్య శిక్షణలో లేకుండా ఉన్నారు. మహిళలు, గ్రామీణ యువత మరింత దారుణ స్థితిలో ఉన్నారు. కృత్రిమ మేధ (ఏఐ), స్వయంచాలక వ్యవస్థల వల్ల ప్రవేశ స్థాయి ఉద్యోగాలు తగ్గుతున్నాయి. కోవిడ్ తర్వాత ఆర్థిక పునరుద్ధరణ సాధారణ ప్రజలకు చేరలేదు. ధరల పెరుగుదల, ఉపాధి లోపం యువతను నిరాశకు గురి చేస్తున్నాయి.

భారతదేశంలో ఈ సమస్య మరింత తీవ్రం. ప్రపంచంలో అతి పెద్ద యువ జనాభా ఉన్న దేశం కావడం వల్ల జనాభా వల్ల కలిగే లాభం... అవకాశం కూడా ఉంది. కానీ 12 సంవత్సరాల మోదీ పాలనలో ఆ అవకాశం వృధా అవుతోంది. అధికారిక గణాంకాల ప్రకారం యువ నిరుద్యోగం 10 శాతం పైనే ఉంది. స్వతంత్ర అంచనాలు 15 శాతం పైన చూపిస్తున్నాయి. పట్టణ యువత, మహిళల్లో ఇది మరింత ఎక్కువ. ఇంజనీర్లు, మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ) గ్రాడ్యుయేట్లలో సగం మంది ఉద్యోగాలు లేకుండా ఉన్నారు. సాంకేతిక రంగంలో నియామకాలు నెమ్మదిగా ఉన్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) వల్ల ప్రవేశ స్థాయి ఉద్యోగాలు తగ్గుతున్నాయి. మేధావుల్లో కూడా ఆందోళన తీవ్రమవుతోంది. చదువుకున్న, డబ్బు ఉన్నవారు విదేశాలకు వెళ్తున్నారు. పేదలు, మధ్యతరగతి యువత నిరాశలో దేశంలో దీనావస్థలో మగ్గిపోతున్నారు.

ఈ నేపథ్యంలో జాతీయ అర్హత సమగ్ర ప్రవేశ పరీక్ష-యూజీ 2026 పేపర్ లీక్, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) ఫలితాల అస్తవ్యస్తత వంటి సంఘటనలు ఉమ్మగాడిని



ముట్టించాయి. లక్షలాదిమంది విద్యార్థులు సంవత్సరాల కష్టం వృధా కావడంతో వారిలో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా, ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ వంటి సంస్థలు, “కాక్రోచ్ జనతా పార్టీ” వంటి సామాజిక ఉద్యమాలు విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్ చేస్తున్నాయి. ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా వ్యాపించే అవకాశం ఉంది. ఇది కేవలం ఒక విద్యా మంత్రి అసమర్థ సమస్య మాత్రమే కాదు. ఇది విద్యా వ్యవస్థ, జాతీయ పరీక్షా సంస్థల (ఎన్‌టీఏ) మూకుమ్మడి వైఫల్యం.ఈ బీజేపీ ప్రభుత్వ అసమర్థతపై యువకులు అనేక ప్రశ్నలు లేవనెత్తారు. ప్రధాన మంత్రి ఈ సమస్యలపై మాట్లాడకపోవడం యువత అసహనాన్ని మరింత పెంచుతోంది. 12 సంవత్సరాల మోదీ పాలనలో ఆర్థిక పరిస్థితులు పూర్తిగా దిగజారాయి. రూపాయి విలువ ఎన్నడూ లేనంతగా పతనం చెందటం, ఆకాశాన్ని అంటే ధరల పెరుగుదల, పేదరికం పెరుగుదల జనాల జీవనాన్ని కష్టతరం చేశాయి. కొద్ది మంది కుబేరులు మాత్రమే సంపన్నులవుతున్నారు. కులం, మతం పేరుతో విభేదాలు పెరిగి దేశ వ్యాప్తంగా సమాజాన్ని చీల్చేస్తున్నాయి. ఉపాధి లేకపోవడం వల్ల యువతీ,యువకులు పెళ్లిళ్లు చేసుకోవటానికి భయపడుతున్నారు. కొందరు యువ జంటలు కూడా సంతానేచ్ఛను విధిలేక వాయిదా వేసుకుంటున్నారు. రోజు రోజుకు గ్రామీణ, పట్టణ పేదరికం పెరిగిపోతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలు, ఉపాధిని సృష్టించడంలో విఫలమవుతున్నారు.

నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లు, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాలు కేవలం ప్రకటనలకు మించి ఫలితాలను ఇవ్వలేదు. సాంకేతిక ఉద్యోగాలు తగ్గుతున్నాయి. అసంఘటిత రంగంలో ఉన్నవారి దుస్థితి మరింత దారుణంగా ఉంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కూడా సవాళ్ల మధ్య ఉంది. ప్రపంచ వృద్ధి రేటు కూడా నెమ్మదిగా ఉంది. వాణిజ్య ఉద్రిక్తతలు, ద్రవ్యోల్బణం, యుద్ధాలు,రుణభారాల సమస్యలు, ఇంధన అభద్రత అనేక దేశాలను ముట్టడిస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో యువత ఎక్కువగా ప్రభావితమవుతోంది. సామాజిక మీడియా ద్వారా యువత తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ, ఒకరినొకరు ప్రేరేపిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో 2024లో జరిగిన ఉద్యమం ఇతర దేశాలకు స్ఫూర్తి అయింది. కానీ అధికారులు ఇంకా పాత తీరులోనే ఉన్నారు. వయసు మీరిన రాజకీయ నాయకులు యువత సమస్యలను అర్థం చేసుకోవడంలో విఫలం అవుతున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే ప్రమాదాలు ఎక్కువ. యువత నిరాశలో మునిగితే సామాజిక అస్థిరత పెరుగుతుంది. భారతదేశం తన జనాభా వల్ల కలిగే లాభాన్ని కోల్పోతుంది. ప్రభుత్వాలు తక్షణం చర్యలు తీసుకోవాలి. విద్యా వ్యవస్థను సంస్కరించి, పరీక్షల సమగ్రతను కాపాడాలి. ఉద్యోగాల సృష్టి, నైపుణ్యాభివృద్ధిపై నిజమైన దృష్టి సారించాలి. అసమానతలను తగ్గించి, సమాన అవకాశాలు కల్పించాలి. ధరల నియంత్రణ, ఆర్థిక స్థిరత్వం కోసం సమగ్ర విధానాలు అవసరం. ప్రధాన మంత్రి, అధికార ప్రతినిధులు యువత ఆవేదనను అర్థం చేసుకుని మాట్లాడాలి. హామీలు కాదు, నిజమైన చర్యలు కావాలి.

యువత భవిష్యత్తు ప్రమాదంలో ఉంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తి అవహేళన కామెంట్స్ కూడా వారిలో ఆగ్రహాన్ని మొండి తనాన్ని పెంచింది. వారి ఉక్రోషం న్యాయమైనది. దీన్ని అణచివేయడం ప్రధానం కాదు. ఈ సమస్యలకు పరిష్కారాలు చూపడం పాలకుల బాధ్యత. లేని పక్షంలో ఈ ఉద్యమాలు మరింత తీవ్రరూపం తీసుకుని, సామాజిక మార్పుకు దారి తీయవచ్చు. ప్రపంచం యువత గొంతుకను వినాలి. భారత్ ముందు ఉన్న సవాలు భారీదే -- దాన్ని అవకాశంగా మార్చాలి.

# మయూర హోటల్ ను సీజ్ చేయాలి



జనసైన్యం సిటి

కరీంనగర్ లోని బస్టాండ్ ఎదురుగా గల మయూర హోటల్ మరియు పీకాక్ హోటలను సీజ్ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యుగంధర్ నగరపాలక కమిషనర్ డిమాండ్ చేశారు. మయూర. పీకాక్ హోటల్ నుంచి వ్యర్థ పదార్థాలను చెత్తబుట్టిలో వేయకుండా నేరుగా డ్రైనేజీల పడడంతో డ్రైనేజీలో మాంసము ఇతర హోటల్ సామాగ్రి పడేయడంతో కుళ్లిపోయి దుర్వాస వస్తుందని అక్కడ పక్కనే గల షటిల్ యజమానులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అంతేకాకుండా బస్టాండ్ వైపు వచ్చే ప్రజలకు సైతం దుర్వాసన భరించలేని విధంగా ఉందని హోటల్ యజమానుల నిర్లక్ష్యంతో దుర్వాసన వేగదలుతుందని వెంటనే మయూర మయూర పీకాక్ హోటలను సీజ్ చేయాలని కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ను ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి యుగంధర్ కోరారు.









## మృగశిర కార్తి వచ్చిన ఐకెపి సెంటర్లలోనే వరి ధాన్యం



**జనసైన్యం సిటి**

బిజెపి జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని 20 కి పైగా గ్రామాలలో 100 లారీల వడ్లు కుప్పలుగా పడి ఉన్నాయి అని అన్నారు. వర్షాలు ముంచుకొస్తున్నాయి, మృగశిర కార్తె వచ్చినది ,కానీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు. మండలంలోని అధికారులు కానీ, అధికార పార్టీ అంట కాగుతున్న ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోవడం లేదు. రైతుల కష్టాలు పట్టించుకునే నాథుడు లేక మండలంలోని రైతులు దిక్కుతో చని స్థితిలో ఉన్నారు అని అన్నారు. రైతులు వడ్ల సెంటర్లలో ఉండడం వలన బలమైన కార్తి రోహిణి కార్తిలో రైతులు నారు పోయలేకపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. అధికారులు తక్షణమే వడ్ల సెంటర్లలో వడ్లు తూకము అయ్యేవిధంగా చూడాలని , యుద్ధ ప్రాతిపదికన వడ్ల కొనుగోలు పూర్తి చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోబుట్టి మోహన్, కమటం శ్రీనివాస్, గొర్రె శ్రీనివాస్, నాయిని మోహన్, ఎర్రం బాలరాజు, గుండ ఎల్లయ్య, వంగపెల్లి రాజశేఖర రెడ్డి, సుధగోని సంతోష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**జనసైన్యం సిటి**

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 4వ డివిజన్ దుర్శేడ్ శివారులో గల ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం మల్లన్న దేవాలయం నుండి ఎల్లమ్మ దేవాలయం వరకు ఏర్పాటు చేసిన నూతన స్ట్రీట్ లైట్లను మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే నగరపాలక సంస్థ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ భూపతి రవీందర్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# మసాలా దినుసులతో రుచులతో పాటు ఆరోగ్య సంరక్షణ

## (10 జూన్ " జాతీయ మూలికలు, సుగంధ ద్రవ్యాల దినోత్సవం" సందర్భంగా)

మన వంట గది నుంచి మసాలా వాసనను బట్టి ఏ వంటకాలు చేస్తున్నారో, ఎంత రుచిగా ఉండబోతోందో తెలుస్తుంది. మన వంటలకు రుచులను అద్దే ఆహార పదార్థాల్లో మూలికలు, సుగంధ ద్రవ్యాల (మసాలా దినుసుల) పాత్ర వెలకట్టలేనిది. వంటలకు రుచితో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తున్న మసాలా దినుసుల ఉత్పత్తి, వినియోగం భారత్‌లో అధికంగా ఉండడం గమనిస్తున్నాం. మన వంటల్లో వాడుకునే అల్లం, వెల్లుల్లి, జిలకర, ఒరిగానో, గసగసాలు, పచ్చి మిరపకాయలు, ఉల్లి కాడలు, సాంబ్రాణి, కొత్తిమీర, పుదీనా, జాజికాయ, స్టార్ అనైస్, వనిల్లా, చింత పండు, జాపత్రి, మెంతులు, ఆవాలు, ఇంగువ, పసుపు, దనిసాలు, నల్ల/తెల్ల మిరియాలు, లవంగాలు, యాలకులు, సోంఫ్, మిరపకాయలు, దాల్చిన చెక్క, బంగారా ఆకు లాంటి అనేక మసాలా దినుసులు తాజాగా లేదా ఎండిన (పండ్లు/ఆకులు/బోర్డు/వేర్లు/పూలు) మూలికలు, సుగంధ ద్రవ్యాలు మన ఆరోగ్యకర జీవితాలతో విడదీయరాని బంధాలను పెనవేసుకున్నాయి. మనం నిత్యం వంటల్లో వాడుకునే మసాలా దినుసుల ప్రాధాన్యం, ప్రయోజనాలను అవగాహన పరచడానికి ప్రతి ఏటా 10 జూన్ రోజు "జాతీయ మూలికలు, సుగంధ ద్రవ్యాల దినోత్సవం (నేషనల్ హెర్బ్స్ అండ్ స్పైసెస్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది.

### ప్రపంచ సుగంధ ద్రవ్యాల తోట - కేరళ:

సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి, వినియోగం, ఎగుమతుల్లో భారతదేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్నది. కేరళను "ప్రపంచ సుగంధ ద్రవ్యాల తోట(గార్డెన్ ఆఫ్ స్పైసెస్)" అని పిలుస్తారు. కేరళలో యాలకులు, నల్ల మిరియాలు, దాల్చిన చెక్క, లవంగాలు, జాజికాయ, జాపత్రి, పసుపు, అల్లం లాంటి సుగంధ ద్రవ్యాలు విస్తారంగా పండుతాయి.కేరళలో ఇడుక్కి, వాయనాడ్, కొట్టాయం ప్రాంతాల్లో మసాలా దినుసుల దిగుబడి అధికంగా నమోదు అవుతున్నది. ఆయుర్వేద సంబంధ అశ్వగంధ, త్రిఫల, బ్రాహ్మి మూలికలు కూడా కేరళలో దొరుకుతాయి. మన దేశంలో లభించే దాల్చిన చెక్క, పసుపు, తులసీ వంటి పదార్థాలు మన ఆరోగ్యఆలకు ఎంతో మేలును చేస్తున్నాయి. వంటల రుచిని పెంచడం నుండి ఔషధ విలువలను అందిస్తున్న మూలికలు, సుగంధ ద్రవ్యాల చరిత్ర వేల ఏండ్ల క్రితం ప్రారంభం అయ్యింది. ఈ మసాలా దినుసులు అధికంగా వృక్ష సంబంధమైనవి. ప్రపంచవ్యాప్తంగా ప్రాచీన నాగరికతలలో వీటి సాగు, వినియోగాలకు సంబంధించిన ఆధారాలు లభిస్తున్నాయి.


### మూలికలు, సుగంధ ద్రవ్యాల ప్రయోజనాలు:

వంటలకు ఘుమఘుమల సువాసనలు, నోరూరించే ఘూచైన రుచులు, అపారమైన ఔషధ విలువలను జోడిస్తున్నాయి మనం వినియోగిస్తున్న మసాలా దినుసులు. ఈ మసాలా దినుసులు జీర్ణ సమస్యలను తగ్గించడం, వాపులను నియంత్రించడం, ఆర్థరైటిస్ సమస్యల పరిష్కారం, శోధ పేగు వ్యాధుల తగ్గింపు, రోగ నిరోధక శక్తిని పెంచడం లాంటి పలు ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. ఇలాంటి ప్రధాన ప్రయోజనాలతో పాటు మసాలా దినుసుల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఉండడంతో హానికరమైన ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరిస్తూ, కణాల ఆక్సీకరణ నష్టాల నుంచి కాపాడుతాయి. గుండె జబ్బులు, క్యాన్సర్, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదీన్ని తగ్గిస్తాయి. శరీర సహజ రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తూనే ఇన్ఫెక్షన్లను నివారించడం గమనించారు. దాల్చిన చెక్క, మెంతుల వాడకంతో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. మసాలా దినుసుల్లో కాల్షియం, ఇనుము, విటమిన్ బి/సి, కెరోటిన్ లాంటి పోషకాలు కూడా ఉంటాయి.

సుగంధ ద్రవ్యాల ఉత్పత్తి, వాడకం, ఎగుమతుల్లో భారత్ ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో ఉండడం హర్షదాయకం. చైనా, వియత్నాం లాంటి దేశాలు తర్వాత స్థానాల్లో నిలిచాయి. దాదాపు 41కి పైగా మసాలా దినుసుల నిధిగా భారతం వర్ధిల్లుతున్నది. గింజలు, తరిగిన పొడులు, పొడులు, వేయించిన, నూనెలో వేయించిన, పైన చల్లుకునే మసాలా దినుసులు మన నిత్య జీవితాలతో అవిభాజ్య



సంబంధాలను పెనవేసుకున్నాయి. కరోనా విపత్తు సమయంలో భారతీయుల ప్రాణాలను కాపాడడంలో వారిలో దాగిన రోగ నిరోధకశక్తి మాత్రమే అని, ఇది మనం తినే మసాలా వంటల వల్ల కూడా పెరిగినట్లు విశ్లేషించడం మనకు తెలుసు.



Hello... SULTANABAD
Now Neha Concept High School
Under the management of
Siddartha
GROUP OF SCHOOLS
EMPOWER. INSPIRE. ACHIEVE
IVY
CBSE
HIGH SCHOOL
Narsaiahpalli, Mndl: SULTANABAD, Peddapalli District
90633 69083
30 YEARS OF EXCELLENCE
SIDDARTHA
ADMISSIONS
OPEN
2026 - 27
Day & Residential
Sripal Reddy Dasari
Chairman
K.VISHWAKSEN
TELANGANA STATE
6th RANK
TOP SSC MARKS
592 /600
KARIMNAGAR DISTRICT
1st RANK
TOTAL STRENTH - 452
ABOVE 570 MARKS - 31
ABOVE 550 MARKS - 122
ABOVE 500 MARKS - 306
30 YEARS OF EXPERIENCE
ACADEMIC EXCELLENCE
IIT FOUNDATION
TRANSPORT
RESIDENTIAL
BHAGATHNAGAR 92906 69083
MANKAMMATHOTA 9205 69083
CHOPPADANDI 91778 69083
VIDYANAGAR 99128 69083
IVY CBSE HIGH SCHOOL 90946 12222



వడ్డేపల్లి మల్లేశం

# కలహాల కాపురాలకు ఆజ్యం పోస్తున్న సీరియళ్లు!

**కుటుంబ, మానవ బంధాలకు విఘాతం కలిగించడమే టీవీ ప్రసారాల లక్ష్యమా? మనిషిని మనిషిగా చూడలేని వ్యవస్థకుపెద్దలు చికిత్స చేయవలసిన బాధ్యత మరిచిపోతెలా?**

వీలైతే తోటి మనిషికి సహాయం చేయాలి లేకుంటే మౌనంగా కూర్చుంటే అంతే చాలు కానీ లేనిపోని కయ్యాలు కల్పించడం సంఘవిద్రోహమే. ఇది నిత్య కృత్యంగా కొనసాగుతున్న దినచర్యగా భావించవచ్చు. ఇదే మాదిరిగా ప్రస్తుతం టీవీ ప్రసారాలు సీరియల్ సామాజిక సంస్కరణకు మానవ సంబంధాల బలోపేతానికి అజ్ఞానంలో ఉన్న వారిని విజ్ఞానములో నికి తీసుకురావడానికి దోహదపడవలసిన బదులు ప్రతి కాపు రాన్ని కలహాలలో ముంచే విధంగా సంభాషణలు, కథాకతనము, వ్యాఖ్యలు, హావభావాలు ఆందోళనకరంగా కనిపిస్తూ ఉన్నాయి. కానీ ఎవరు ఎందుకు వ్యతిరేకించడం లేదు అనేది నాకు ఉన్నటువంటి ఆశ్చర్యకరమైన అభిప్రాయం. రాజకీయాలను, సామాజిక అంశాలను, రాజకీయ పార్టీల విధానాలను, ప్రభుత్వ ప్రజా దృక్పథాలను, ప్రజల సామాజిక బాధ్యతలను నిరంతరం ఏదో ఒక మూలన చర్చిస్తూ సామాజిక రాజకీయ విశ్లేషకులు మేధావులు బుద్ధి జీవులు నిత్యం మార్గ నిర్దేశం చేస్తూనే ఉన్నారు. ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నటువంటి రాజకీయ పార్టీలకు గుణపాఠం కూడా చేస్తున్నారు. కానీ ఇలాంటి సామాజిక విఘాతానికి దోదకారులవుతున్నటువంటి టీవీ ప్రసారాలు సీరియల్ ఇతర కార్యక్రమాలలో ఉన్నటువంటి అనౌచిత్యాన్ని, అర్ధనగ్న దృశ్యాలను, విగాతము కలిగించే సంభాషణలు, కలహాలు కయ్యాలను నేర్పే మాటలు కల్లారా చూస్తూ చెవులారా వింటూ హావ భావాలను చూస్తూ ఆశ్చర్యపోతూ కూడా మౌనంగా ఉంటున్నారు కానీ ప్రశ్నించడం లేదు ఎందుకు? సామాన్య ప్రేక్షకుల నుండి మేధావుల వరకు ఈ సన్నివేశాలు అందరికీ ఒకే మాదిరిగా కనిపిస్తున్నాయి కదా! ఆటవిడుపుగా, టైం పాస్ గా, పొద్దు గడవడానికి అన్నట్లుగా చూస్తే ప్రయోజనం ఏముంటుంది? ప్రతి పనికి ప్రతి కార్యానికి ఆలోచనకు ఆచరణకు సిద్ధాంతానికి చేష్టలకు ప్రయోజనం అంటూ ఉండాల్సిందే. టీవీ ప్రసారాలకు మాత్రం ఈ మినహాయింపు ఎందుకు? ఎవరు ప్రశ్నించకుండా ఇంత మౌనంగా ఉండడం లోని ఆంతర్యం ఏమిటి? ప్రతి ఒక్కరం కూడా ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే తెరమీద తాత్కాలికంగా కొద్ది నిమిషాలు కనపడుతున్నటువంటి దుష్ప్రచారాలు, దుష్ప్రభావాలు, నిందలు, కలహాల సన్నివేశాలు శాశ్వతంగా మానవ జీవితాలను సమాధి చేస్తూ ఉంటే వేలాది కుటుంబాలు వీధిపాలవుతూ మానవ కుటుంబ బంధాలు తెగతెంపులు కావడాన్ని మనం కల్లారా చూస్తూనే ఉన్నాం. అయినా ఒక్కసారి కూడా ప్రశ్నించడం లేదంటే వాళ్ల దృష్టిలో ఈ సీరియల్ ప్రసారాలు సమాజాన్ని ఉద్ధరిస్తున్నాయా?

అసభ్యకరమైనటువంటి సన్నివేశాలు, వేషధారణ, పలకరింపులు, అంగాంగ ప్రదర్శనలు సమాజాన్నిముఖ్యంగా యువతను చిందరవందర చేస్తున్నాయి అంటే అతిశయోక్తి కాదు. తమ కర్తవ్యాన్ని, వృత్తిని మరిచి వికృత చేష్టలు వేషధారనతో ఇప్పటికే సెల్ఫోన్ వ్యవస్థలో ఎన్ని అంశాలు ఉపయోగకరంగా ఉన్నాయో అంతకు మించిన స్థాయిలో మనిషిని కూ ల దోచే విధంగా ఇబ్బెట్టుగా ఉండే సంభాషణలు సన్నివేశాలు గంటల తరబడిగా చూసే అలవాటుకు పురికొల్పి ఎంతో దుష్ప్రభావానికి గురి చేస్తూనే ఉన్నాయి. సెల్ ఫోన్లతో పాటు టీవీ ప్రసారాలు మరింత ప్రభావవంతమైనటువంటి మీడియాగా మానవ సమాజం పైన ఇలాంటి ఆకృత్యాలను రుద్దుతూ ఉంటే ఏ కొద్దిమంది నిర్మాతలు రచయితలు, కళాకారులు నటుల సంతృప్తి కోసం వారి ఉపాధి కోసం వారి మెప్పు కోసం ప్రజలు నిర్బంధంగా చూడాల్సిందేనా? ఇప్పటికే వ్యాపారమయమైన మానవ సంబంధాలు పడి లేస్తూ కుంటి నడక నడుస్తూ ఉంటే మనుషుల మధ్యన కయ్యాలను నూరిపోసే మాటలు సందర్భాలు సన్నివేశాలు ఏవగింపులు ఉన్నవాళ్లు లేని వాళ్ళ మధ్యన అసమానతలు అంతరాలను ప్రత్యక్షంగా కళ్లారా చూపిస్తూ, బంగారు ఆభరణాలతో, అంగాంగ ప్రదర్శనలతో, జీవితమంటే ఇదే అనే రీతిలో తెరమీద కనిపిస్తే నిజజీవితంలో ఏమాత్రం పొంతనలేని సన్నివేశాలను నిర్బంధంగా ప్రజలు చూడవలసిందేనా? ఈ అంశం మానసికవేత్తలు, సామాజికవేత్తలు, మేధావులు, బుద్ధి జీవులకు ఏనాడు మనసుకు తోచలేదా? నిజజీవితంలో ఉన్న కథలను చూపిస్తున్నారా? లేదా తెరమీద చూపిస్తున్న కథల వల్ల జీవితాలు చెడి మారిపోతున్నాయా? ప్రశ్నించుకోవలసిన అవసరం ఎంతగానో ఉన్నది. ఎందుకంటే అనేక అసమానతలు అంతరాల వలన కుటుంబ బంధాలు బంధుత్వాలు బలహీనంగా కావడం, ఇదే అదనగా వికృత



చేష్టలతో సంబంధాలను తెగదింపులు చేసుకోవడానికి సిద్ధపడుతూ తమ చుట్టూ మాత్రమే గిరిగేసుకొని బ్రతికే కుటుంబ బంధాల కొత్త భాష్యానికి అలవాటు పడుతూ ఉంటే ఇక పక్క వాడితో సంబంధాలు ఎలా ఉంటాయి? అంతెందుకు ఒక కుటుంబంలో ఉన్నటువంటి వ్యక్తుల మధ్యనే బంధాలు అతి బలహీనంగా ఉన్న విషయాన్ని ఎవరైనా కాదనగలరా? భార్యాభర్తల మధ్యన బంధాలను కూడా కలహాలతో చూపెట్టే సందర్భాలు తెరమీద కనబడుతుంటే భార్య భర్తను భర్త భార్యను గౌరవించే అవకాశం ఉంటుందా? కన్నపిల్లలు వృత్తికి, పనికి, క్రమశిక్షణకు దూరమై వికృత చేష్టలకు అలవాటు పడుతూ ఉంటే ఆ సన్నివేశాలను బలంగా చూపిస్తూ ఇదే నిజజీవితమని నమ్మించే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసం?

టీవీ ప్రసారాల నిర్వహణకు సంబంధించి నియమ నిబంధనలు ఆదేశాలు మార్గదర్శక సూత్రాలను రూపొందించే క్రమంలో అలాంటి కమిటీలలో బుద్ధి జీవులు సామాజికవేత్తలు మేధావులను పాల్గొనేలా చూడాల్సిన అవసరం ఉంది. అత్యాచారాలు హత్యలు జరిగిన తర్వాత కారణాలను వర్ణిస్తూ చేసే మానసికవేత్తల అభిప్రాయాలు, విశ్లేషణలు విభిన్న రకాలుగా స్పష్టం చేయడం జరుగుతూ ఉంటుంది. అదే అలాంటి సన్నివేశాలు జరగకుండా ముందు జాగ్రత్తగా తీసుకోవాల్సినటువంటి హెచ్చరికలను అమలు చేసినట్లయితే కొంతవరకు అలాంటి దుష్ట సంఘటనలను జరగకుండా చూడవచ్చు కదా! మద్యపానాన్ని, అత్యాచారాలను, హత్యలను, వివక్షతను, ఏవగింపును, కుట్రలను, తోటి వారి పట్ల చిన్నచూపు, నిందలు, కయ్యాలు, కలతలు, కన్నీళ్లు ప్రతి సీరియల్ లో నిరంతరం దర్శనమిస్తూనే ఉన్నాయి. అలాంటి వాటి పట్ల స్పందించినటువంటి జనం తమ నిజ జీవితంలోని అంశాలకు అదే మాదిరిగా స్పందించే అవకాశం ఉంటుంది కదా! ఈ రకంగా సీరియల్ వ్యక్తుల జీవితాలతో ఆడుకోవడం ఎంతవరకు సమంజసం?.ఈ ప్రసారాలు, సీరియల్లు వ్యక్తుల జీవితాలను మార్చాలి, మానవతా కుసుమాలను పూయించాలి , మనిషిని మనిషిగా చూసే సంస్కారాన్ని అలవాటు చేయాలి, ఓర్పు నేర్పును పెంచాలి, తప్పటడుగులు వేసే వారికి నచ్చజెప్పాలి, నిండైన మూర్తి మత్వాన్ని అలవరచాలి. ఈ పనులకు బదులుగా ఆడంబరాలు అవమానాలు నిందలు కుట్రలు చేదు మాటలు అసహ్య కరమైన చేష్టలు తాత్కాలికంగా ఉల్లాసం అనిపించినా శాశ్వతంగా మనిషి జీవితాన్ని నాశనం చేసే అనేక సన్నివేశాలను రద్దు చేయడం ద్వారా నిర్వాహకులు రచయితలు టీవీ ప్రసార బాధ్యులు చివరికి ప్రభుత్వం తమ సామాజిక బాధ్యత నిర్వహించాలి. ఇలాంటి వారికి సామాజిక వేత్తలు మేధావులు విశ్లేషకులు తగిన పాఠాలు చెబుతూ ఉండాలి. అప్పుడు మాత్రమే అంతో ఇంతో బలిష్టంగా ఉన్నటువంటి మానవ సంబంధాలు మరింత దిగజారకుండా ఉండడానికి, చేదు ఫలితాలు కనపడకుండా కాపాడుకోవడానికి, మనిషిని మనిషిగా చూసే మానవ సమాజాన్ని కొంతకాలం నిలబెట్టుకోవడానికి అవకాశం ఉంటుంది. ఎందుకంటే వ్యక్తి పూర్తిగా డబ్బు, స్వార్థం, అహంకారం, ఆధిపత్యం చుట్టూ ప్రవర్తిస్తున్న వేళ మనిషిని మహోన్నతునిగా చూడాలనుకోవడం అత్యాశే కావచ్చు కానీ ఆ ప్రయత్నం చేయక తప్పదు. అటువైపుగా తీసుకువెళ్లే ప్రయత్నాలను ఈ సీరియల్లు టీవీ ప్రసారాలు కనుక తమ లక్ష్యంగా పెట్టుకుంటే ఈ వ్యవస్థ మరింత బాగుంటుంది. సీరియల్ నిర్వాహకులు ఇకనుండి తమ మనసు మార్చుకొని, శైలిని సవరించుకొని, చేష్టలను సంస్కరించుకొని వ్యవస్థను బలోపేతం చేసే దిశగా కొనసాగించాలని మనం కోరుకుందాం! మనసారా ఆశిద్దాం! అందుకు భిన్నంగా ప్రజా వ్యతిరేక చర్యలకు, సామాజిక విఘా తానికి తలపెట్టే ప్రతి చర్యను కార్యక్రమాన్ని సన్నివేశాన్ని సంఘటనను నిరంతరం ఖండించాలి. ప్రతిఘటించాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నది. ఇక ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటుందా? సామాజిక బాధ్యతను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటుందా? వేచి చూడవలసివుంది.



## జమ్మికుంట లో ముగిసిన జనగణన ప్రక్రియ



**జనసైన్యం సిటి**
దేశవ్యాప్తంగా సెన్సెస్ 2026 జనగణన ప్రక్రియ ఎట్టకేలకు జూన్ 9 తో ముగిసింది. దేశంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం రాష్ట్రాలలో జిల్లా కేంద్రాలలో ప్రతిష్టాత్మకంగా జనగణన ప్రారంభించింది. మే 10 నుండి జూన్ 9 వరకు జనగణన కొనసాగింది. ఆఖరి రోజు కావడంతో జమ్మికుంట మున్సిపల్ కేంద్రంలో జనగణన ఎన్నిమేరేటర్లు, సూపర్ వైజర్లు తమకు కేటాయించిన బ్లాక్ లలోని గణన గృహాలు, కుటుంబాల సంఖ్యను ఉన్నతధికారులకు సమర్పించారు.మండు వేసవిలో మొదటి దఫా డిజిటల్ సెన్సస్-2026 నిర్వహణ లో ఉపాధ్యాయులు తమ బాధ్యతలు నిర్వహించడం గమనార్హం. దాదాపు 34 ప్రశ్నలతో కూడిన డిజిటల్ సెన్సెస్ 2026 సాఫీగా కొనసాగింది.సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ఈ జనగణన ప్రక్రియ తోడ్పడుతుందనే భావకూడ ప్రజలు కూడా అందుకు సహకరించడంతో జనగణన ప్రక్రియ సాఫీగా ముగిసింది. ఎన్యుమరేటర్లుగా, సూపర్ వైజర్లు గా ప్రభుత్వ ఉపాధ్యాయులను విధులలోకి తీసుకొని బాధ్యతలను అప్పగించడంతో ప్రక్రియ ముగిసింది. సెన్సస్ కు సంబంధించిన ట్రైనింగ్ రెమ్యునరేషన్ హాజరు సర్టిఫికెట్లు తక్షణమే విడుదల చేయాలని ఉన్నతస్థాయి అధికారులను కోరారు.

## పందిళ్ల బ్రిడ్జి వద్ద హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలి



**జనసైన్యం సిటి**
హుస్నాబాద్ నుంచి సిద్దిపేట వెళ్లే మార్గంలో ఉన్న పందిళ్ల బ్రిడ్జి వద్ద తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తక్షణమే హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షులు అయిలేని మల్లికార్జున రెడ్డి ప్రభుత్వ అధికారులను కోరారు. గత నెల రోజుల్లోనే పందిళ్ల బ్రిడ్జి పరిసర ప్రాంతంలో నాలుగు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, వాటిలో ఇద్దరు మృతి చెందగా మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా వాగుపై కొత్త బ్రిడ్జి నిర్మించినప్పటికీ, బ్రిడ్జి పొడవు మరింత పెంచి నిర్మించి ఉంటే వాహనదారులకు సౌకర్యవంతంగా ఉండేదని అభిప్రాయపడ్డారు. అలాగే, కొత్త జాతీయ రహదారి పాత రోడ్డుతో పోలిస్తే ఎత్తులో ఉండటంతో వాహనదారులు బ్రిడ్జి వద్దకు చేరుకునే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అయితే అక్కడ ప్రమాద సూచికలు, హెచ్చరిక బోర్డులు లేదా వేగ నియంత్రణ సూచనలు లేకపోవడం వల్ల ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందన్నారు.కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పందిళ్ల బ్రిడ్జి వద్ద అవసరమైన రోడ్డు భద్రతా సూచికలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అయిలేని మల్లికార్జున రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో వెంటనే విలీనం చేయాలి



**జనసైన్యం సిటి**

ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విలీన ప్రక్రియను ప్రారంభించాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న డిమాండ్ చేశారు. హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల్లో ప్రస్తుతం నెలకొన్న “విలీనమా..? లేక యూనియన్ ఎన్నికలా..?” అనే గందరగోళానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తెరదించాలని కోరారు. ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేసి, విలీన ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ఉద్యోగులతో పాటు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్, సీపీఐ కొహెడ మండల కార్యదర్శి వెల్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో ఫర్టిలైజర్ షాపుల తనిఖీలు



**జనసైన్యం సిటి**

హుస్నాబాద్ మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ, ఎస్సై పాకాల లక్ష్మారెడ్డితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా డీలర్లకు పలు సూచనలు జారీ చేశారు.రైతులకు నాణ్యమైన సన్న రకం వడ్ల విత్తనాలు అందుబాటులో ఉంచాలని, నకిలీ విత్తనాల విక్రయం లేదా ఎరువులు,పురుగుమందులు, విత్తనాలను అధిక ధరలకు విక్రయించినట్లయితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని సూచించారు.అదేవిధంగా ప్రతి షాపులో స్టాక్ బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ నిబంధనలను ఉల్లంఘించే డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారి లైసెన్సులను కూడా రద్దు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

# ఈనెల 13న బీజేపీ స్వచ్ఛ పాఠశాల



**జనసైన్యం సిటి**
కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. “స్వచ్ఛ పాఠశాల” పేరుతో తన పార్లమెంట్ నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజవర్గాల్లోని అన్ని గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఉన్నత ప్రభుత్వ పాఠశాలలన్నింటిన్నీ పరిశుభ్రం చేయాలని నిర్ణయించారు. “స్వచ్ఛ పాఠశాల” పేరుతో ఈనెల 13న ఆయా పాఠశాలలన్నింటినీ పరిశుభ్రం చేయాలని పిలుపునిచ్చారు. ఈరోజు కరీంనగర్ లోని చైతన్యపురిలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని జిల్లాల అధ్యక్షులు, మండలాధ్యక్షులతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమావేశమయ్యారు. మోదీ 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈనెల 15నుండి పాఠశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆయా ప్రభుత్వ పాఠశాలన్నింటినీ పరిశుభ్రం చేసి సుందరంగా ముస్తాబు చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గంలో రేపు(10న) మండలాల వారీగా పార్టీ కార్యకర్తలంతా సమావేశమై ఒక్కో పాఠశాల వారీగా ఇంచార్జీలను నియమించాలని సూచించారు. ఈనెల 11, 12 తేదీల్లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు గ్రామాలకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో “టిఫిన్ బైఠక్” పేరుతో సమావేశం నిర్వహించాలని పిలుపునిచ్చారు. “ప్రతి స్కూల్ లోని ఎన్ని తరగతి గదులుంటాయో, ఒక్కో గదికి ఇద్దరు చొప్పున కార్యకర్తలను కేటాయించాలి. ఈనెల 13న అన్ని పాఠశాలల్లోని అన్ని తరగతి గదులను శుభ్రం చేయించాలి. అవసరమైతే చీపురు, క్లాత్ వంటి వస్తువులను తీసుకెళ్లాలి. క్లాస్ రూంలను శుభ్రం చేయడంతోపాటు ఆయా పాఠశాలలను సుందరంగా ముస్తాబు చేయాలి. స్కూల్ ను క్లీన్ చేయడం ద్వారా ఒక మంచి వాతావరణం కల్పించాలి. ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్ స్టా గ్రాం వంటి సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలి“ అని కోరారు. దీంతోపాటు ఈనెల ప్రతి గ్రామంలో “మీ పిల్లలను పాఠశాలల్లో చేర్పించండి” అనే నినాదంతో ఊరూవాడా ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దీనిపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ ఏడాది కూడా ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే విద్యార్థులకు మోదీ గిఫ్ట్ పేరుతో ఉచితంగా బ్రాండెడ్ సైకిల్ ను అందజేయాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. “ఇదే విషయాన్ని ఊరూవాడా చెబుతూ ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదువుకునే ప్రతి ఒక్కరికి ఉచితంగా బ్రాండెడ్ సైకిల్ అందిస్తామని చెప్పండి. గతంలో మాదిరిగా కాకుండా ఈసారి రికార్డు స్థాయిలో ఒకేసారి ఒకే టైంలో అన్ని ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేద్దాం. అవసరమైతే గిన్నిస్ బుక్ రికార్డులో నమోదయ్యేలా క్రుషి చేద్దాం. తద్వారా ప్రజల్లోకి మంచి సందేశాన్ని పంపుతాం.”అని పేర్కొన్నారు.

**రేపు మహాశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు**
మరోవైపు 12 ఏళ్ల మోదీ పాలనను పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రేపు ఉదయం కరీంనగర్ మహాశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

## మున్సిపల్ పాలకవర్గం, అధికారులు డంపు యార్డు పరిశీలన.



**జనసైన్యం సిటి**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో పలు పారిశుధ్య, భద్రతా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పురపాలక సంఘ పాలకవర్గం, కమిషనర్ కలిసి పట్టణంలోని పొడి చెత్త సేకరణ కేంద్రం, కంపోస్ట్ యార్డు, డంపు యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి పురపాలక సంఘం వాహనాలకు అందించాలని ప్రజలకు సూచించారు. తడి చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీ, పొడి చెత్తను రీసైక్లింగ్ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని వివరించారు. చెత్తను కలిపి ఇవ్వడం వల్ల వ్యర్థాల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తి పర్యావరణ కాలుష్యం పెరిగే ప్రమాదం ఉందన్నారు.అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు డంపు యార్డులో జరుగుతున్న వ్యర్థాల నిర్వహణ విధానాన్ని పరిశీలించి పారిశుధ్య సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. పట్టణంలో స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, సమర్థవంతమైన ఘన వ్యర్థాల నిర్వహణకు పురపాలక సంఘం కట్టుబడి ఉందని తెలిపారు.

**ఎలక్ట్రీషియన్ సిబ్బందికి పిపిఈ కిట్ల పంపిణీ**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ ఎలక్ట్రీషియన్ సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాల (గ్లౌజు) కిట్లను చైర్‌పర్సన్ పంపిణీ చేశారు. విద్యుత్ పనులు నిర్వహించే సిబ్బంది భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఈ కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమాల్లో కమిషనర్ టి.మల్లికార్జున్, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు చెన్నబోయిన అనూష, బూరుగు లత, కోండ రజిత,పిల్లి తిరుపతి, బొలిశెట్టి రాజు, సావుల మంజుల,పూదరి వరప్రసాద్,కేశవేని రమేష్, గాదెపాక రవీందర్, బత్తుల స్వరూప,గోపగోని శోభన్ బాబు, కో-ఆప్షన్ సభ్యుడు ఎం.డి హసన్‌తో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.